## క్లుప్తంగా

### ప్రైవేటు పాఠశాలల హర్షం



ఎమ్మెల్సీతో ప్రైవేటు పాఠశాలల యజమానులు

గిద్దలూరు రూరల్: ఎంఎల్‌సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరులో గిద్దలూరు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఉపాధ్యాయులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలు వివరించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం 38, 90 ప్రకారం ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రెన్యువల్ 3 సంవత్సరాల నుంచి 8 సంవత్సరాలకు పెంచినందుకుగాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంఎల్‌సీ పర్వతరెడ్డి ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ఉపాధ్యాయుల సమస్యల కోసం తన వంతు సహకారాలు అందిస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యులు అచ్చుకట్ల ఖాజావలి, జింకా చంద్రశేఖర్, కె.గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

### వృద్ధాశ్రమానికి రూ. 10 వేల విరాళం



విరాళం అందజేస్తున్న సాయి భక్తులు

కురిచేడు: మండలంలోని పడమరవీరాయపాలెం గ్రామంలోని శ్రీ కరుణా వృద్ధాశ్రమంలో దొనకొండ సాయి మందిరం ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం రూ. 10 వేల విరాళం అందజేశారు. మాజీ సర్పంచ్ ఆలంపల్లి పిచయ్య, అనంత లక్ష్మి ఆశ్రమ భవన నిర్మాణానికి రూ. 4500 సహాయం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు యం. కాశయ్య ధన్యవాదాలు తెలిపారు.

### భక్తి శ్రద్ధలతో పోలేరమ్మకు పూజలు



ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ తల్లి

మార్కాపురం టౌన్: మార్కాపురం శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణ వాసులతోపాటు వేములకోట, సీతనాగులవరం, రామచంద్రపురం తదితర గ్రామాల నుంచి భక్తులు కుంకుమ బండ్లతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఆలయ సమీపంలోని నాగశిలలు, పుట్టకు పూజలు చేశారు. ఈవో చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

### గొట్లగట్టులో సెమీ క్రిస్మస్ సందడి



సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న విశ్వాసులు

కొనకనమిట్ల: క్రీస్తు బోధనలతో ఏసు రక్షణ ఉంటుందని, ప్రజలు శాంతి మార్గంలో జీవించడమే లోకరక్షకుడైన ఏసుకు ఇష్టమని పాస్టర్లు మారంరెడ్డి కాశిరెడ్డి, జాన్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ నెల ప్రారంభం సందర్భంగా గొట్లగట్టులోని సియోను ప్రార్థనా మందిరంలో ఆదివారం సెమీ ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు బోధనలను వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ గీతాలు ఆలపించి కేక్ కట్ చేశారు. పాస్టర్ కాశిరెడ్డిని చర్చి నిర్వాహకులు సన్మానించారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ, చైర్మన్ కృష్ణ, నాయకులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

మార్కాపురం: రాజ్యాంగ దినోత్సవాన్ని మార్కాపురం నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మార్కాపురంలోని జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో అంబేడ్కర్ విగ్రహానికి పురపాలక శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాళులర్పించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు అనే సిద్ధాంతంతో భారత రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఆదిమూలపు విశాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల పిచ్చయ్య, త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ మస్తానయ్య, వైఎస్సార్ సీపీ నాయకుడు సుబ్బారావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వాన్ని రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు సిరాజ్, కొత్త కృష్ణ, కశ్శెట్టి నగేష్, షెక్షావలి, హర్షిత, వైఎస్సార్‌సీపీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, ఉత్తమ కుమార్, కురాటి చెన్నకేశవులు, బూదాల సతీష్, ఆసీఫ్‌ఖాన్, పార్టీ ప్రధాన కార్యదర్శి శేషయ్య, కరీంబాషా తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: తర్లుపాడు మండలం కేతగుడిపిలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ మౌలాలి సేకరించి, రూపొందించిన రాజ్యాంగ ప్రవేశిక చిత్రపటాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. మౌలాలిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు మండ్లా రామాంజనేయులు, వైఎస్సార్ కేపీ ఏపీఎం రమేష్, సీసీ షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: మండలంలోని ఓబులక్కపల్లి, జువ్వలేరు పంచాయతీల్లో ఆదివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథిగా డీఎల్‌డీఓ సాయికుమార్ పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు నివాళులర్పించారు. ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని వివరించి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఆరు రూట్లలో నిర్వహిస్తున్నట్లు డీఎల్‌డీఓ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, సీడీపీఓ సుధామారుతీ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు వెంకటరెడ్డి, శ్రీకాంత్, ఏపీఎం మాణిక్యరావు, ఏపీఓ వెంకటరావు, హెల్త్ సూపర్‌వైజర్ నారు శ్రీనివాసరెడ్డి, వీఆర్వో బాల వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

తర్లుపాడు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.వరాలు, కోఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, పార్టీ నాయకులు ప్రభాకర్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని లింగారెడ్డికాలనీ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మౌలాలీ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కొనకనమిట్ల: రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని గొట్లగట్టు కేజీబీవీ ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ పేర్కొన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, బాలికలు కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థినులకు అంబేడ్కర్ జీవిత చరిత్రను వివరించారు.

గిద్దలూరు రూరల్: ప్రపంచ దేశాలల్లో ఆదర్శంగా నిలిచేలా రాజ్యాంగం రచన చేసిన డాబీఆర్ అంబేడ్కర్‌కు వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం సమీపంలో గల అబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో శ్రమించారన్నారు. రాజ్యాంగ విలువల పట్ల పౌరుల్లో గౌరవ భావాన్ని పెంపొందించడమే రాజ్యాంగం ప్రధాన లక్ష్యమన్నారు. సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, పెద్దవలి, బాలిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు డా.భూమా నరసింహారెడ్డి, ముద్దర్ల శ్రీను, కోటయ్యగౌడ్, కాతా నరసింహారెడ్డి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: అంబేడ్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. మాలమహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జి దార్ల ప్రేమ్‌కుమార్, నాయకులు కిరణ్‌కుమార్, నూలిమహేష్, రవికుమార్, ఖాసీం పాల్గొన్నారు.

కంభం: భారత రాజ్యాంగ దినోత్సవం, ఎన్‌సీసీ వేడుకలను ఆదివారం స్థానిక వాసవీ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వాసవీ విద్యాసంస్థల కరస్పాండెంట్ గోళ్ళ సుబ్బరత్నం, ప్రిన్సిపాల్ రాము, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక నవోదయ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులతో కలిసి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ విజయ్‌కుమార్, యోబు, అల్లూరయ్య పాల్గొన్నారు.

దొనకొండ: ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకుడు ఆదిమూలపు ప్రభుదాసు ఆధ్వర్యంలో దొనకొండలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం ఆదివారం నిర్వహించారు. స్థానిక అడ్డ రోడ్డులో ఏర్పాటు చేసిన డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లెల ఆనంద్‌కుమార్, కొండయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కేజీబీవీ ప్రిన్స్‌పాల్ లిల్లీ ప్రకాశ్‌వాణి అన్నారు. ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నివాళులర్పించిన పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న రాజ్యాగ ప్రతిని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా దేశానికి గణతంత్ర ప్రతి పత్తి వచ్చిందన్నారు. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని, పలు వ్యవస్థలను తయారు చేసి పరిపాలన ఎలా ఉండాలో సూచనలు చేసిందని వివరించారు. 2015 నుంచి ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటామని చెప్పారు.



గొట్లగట్టు కేజీబీవీలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రభుదాసు



కంభంలో ఎన్‌సీసీ విద్యార్థుల ర్యాలీ



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



బేస్తవారిపేట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



తర్లుపాడులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ భూలక్ష్మి, మురారి



అంబేడ్కర్, గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న డీఎల్‌డీఓ, అధికారులు



రాజ్యాంగ ప్రవేశిక చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ, ఉడుముల

# వైభవంగా కార్తీక పౌర్ణమి



పెద్దారవీడు: కోలాటం వేస్తున్న చిన్నారులు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని బొద్దికూరపాడులో గల శ్రీగంగా పర్వత వర్ధిని సోమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రమిదలు, రంగులతో శివలింగాకృతిని అలంకరించారు. లక్ష దీపోత్సవ కార్యక్రమంలో అయ్యప్ప, శివమాల ధరించిన స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పూజారి ఎస్‌వీ రమణయ్య, ఉద్దండ రమణయ్య, మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కాగడాలతో జ్వాలాతోరణం చేపట్టారు.

నేడు కోటి దీపోత్సవం

గిద్దలూరు రూరల్: కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని కొండ మీద గల శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆవరణలో సోమవారం రాత్రి 7 గంటలకు కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు దప్పిలి శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. భక్తులకు అల్పాహారం అందజేస్తామన్నారు.

పెద్దారవీడు: పవిత్ర కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి శివాలయాల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో దీపారాధనలు వెలిగించి పూజలు చేశారు. పెద్దారవీడు శివాలయంలో మహిళలు అధిక సంఖ్యలో దీపారాధనలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు మేడవరం రాఘవేంద్ర ఆధ్వర్యంలో శివలింగానికి గణపతి పూజ, అభిషేకాలు, పంచామృతం, తదితర పూజలు చేసిన అనంతరం పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తిపాటలతో చిన్నారులచే కోలాటం, భజనలు నిర్వహించారు.

పెద్దదోర్నాల: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు భారీగా చేరుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్వతీ సమేత చెన్న మల్లేశ్వరాలయం, లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, అయ్యప్ప స్వామి దేవాలయాల్లో కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా చెన్న మల్లేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. కోటి దీపోత్సవాన్ని నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు మణిస్వామి, కొండవీటి సుదర్శనాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బేస్తవారిపేట: మండలంలోని శివాలయాలు కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. బేస్తవారిపేటలోని స్థానిక అంబా మల్లేశ్వరస్వామి, కాశీచంద్రమౌళీశ్వరస్వామి, సోమవారిపేటలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కోటిదీపోత్సవం, జ్వాలాతోరణం, అభిషేకాలు నిర్వహించారు. అంబామల్లేశ్వరస్వామి ఆలయంలో ఉదయం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం ఏర్పాటు చేశారు. మోక్షగుండం ముక్తీశ్వరక్షేత్రం, ఒందుట్లలోని బృగుమహేశ్వర, పిటికాయగుళ్లలోని పితికేశ్వర ఆలయాల్లో కార్తీక పౌర్ణమీ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా జ్వాలా తోరణం

త్రిపురాంతకం: కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి, శ్రీబాలాత్రిపురసుందరీదేవి వారి ఆలయంల వద్ద జ్వాలాతోరణం, కుమారగిరి అఖండ జ్యోతి ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. త్రిపురాంతకం ఆలయాల వద్ద కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అర్చకులు విశ్వనారాయణ శాస్త్రి, ప్రసాద శర్మ జరిపించారు.



బేస్తవారిపేట: ప్రత్యేక అలంకరణలో కోట సత్య మణికంఠేశ్వరస్వామి



పెద్దారవీడు శివాలయంలో దీపాలను వెలిగిస్తున్న మహిళలు



కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

# యూటీఎఫ్‌కు బూచేపల్లి అండ



కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విఠపు బాలసుబ్రహ్మణ్యం

దర్శి (కురిచేడు): యూటీఎఫ్ అంటే బూచేపల్లి కుటుంబానికి ఎనలేని ప్రేమ ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. స్థానిక టీచర్స్ కాలనీలో యూటీఎఫ్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. యూటీఎఫ్ నాయకులు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దివంగత దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి యూటీఎఫ్ కార్యాలయానికి స్థలం ఇచ్చారని, ఆస్థలంలో భవనం నిర్మించి దానిని తాను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయాలను తమ కుటుంబం కొనసాగిస్తుందని ఆమె నొక్కి వక్కాణించారు. ఉన్నతమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే మూలకారణమన్నారు. క్రమశిక్షణ గల యువతను తయారు చేసి దేశానికి అందించాలని కోరారు. యూటీఎఫ్‌కు ఏ అవసరమొచ్చినా మేమున్నామని మరువ వద్దన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె. శ్రీనివాస్, ఇతర నాయకులతో కలిసి ఉపాధ్యాయులను టార్గెట్ చేసి చిన్న తప్పులకు మెమోలు ఇస్తూ డీఈఓ వేధిస్తున్నారని, జిల్లాకు రెగ్యులర్ డీఈఓ లేరని ఈ సమస్యలపై ఇన్‌చార్జి డీఈఓ, ఆర్జేడీతో మాట్లాడి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆమె రాబోవు జిల్లాపరిషత్ సమావేశంలో ఆర్జేడీతో మాట్లాడి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఏ ప్రభుత్వంలో అయినా సమస్యలు ఉండటం సహజమని దర్శి మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు అన్నారు. ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులను సంక్షేమ పథకాలకు వినియోగించుకుంది, వాటిని తిరిగి సకాలంలో చెల్లించి ఉపాధ్యాయులకు సహకరించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాదు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థలో సంస్కరణల పేరిట అనూహ్యమైన మార్పులు తెచ్చి అందమైన మార్పులు తెచ్చారు, మధ్యాహ్న భోజనం మెరుగ్గా పెట్టడం ఆనందకరమైన విషయమన్నారు. అలాగే రాష్ట్రమంతా ఒకే విద్యావిధానం అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల కూడా ప్రభుత్వం అంకితభావంతో ఉన్నట్లయితే ఉపాధ్యాయులు ఇంకా మెరుగ్గా పనిచేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడారు. పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిబురెడ్డి, జిల్లా అధ్యక్షుడు వి. వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్. రవి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పి.రమణారెడ్డి, జిల్లా సహ అధ్యక్షుడు ఉమా మహేశ్వరి, జిల్లా గౌరవాధ్యక్షులు కేశవరాజు, జిల్లా కార్యదర్శులు డి. వెంకటరెడ్డి, టి. రాజశేఖర్, మండల వైఎస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కౌన్సిలర్ ఆవుల జ్యోతి, ఎంపీడీఓ కుసుమకుమారి, ఎంఈఓ రఘురామయ్య, యూటీఎఫ్ మాజీ బాధ్యులు ఎస్వీ సుబ్బారెడ్డి, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శి మీనిగ శ్రీను, పి. కాశీం, ఐదు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కార్తీక వన భోజనాలు

మార్కాపురం: బీసీలందరూ ఐక్యంగా ఉండాలని బ్రిలియంట్స్ కమ్యూనిటీ అసోషియేషన్(బీసీ) రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది పీఎల్‌పీ యాదవ్ కోరారు. కార్తీక మాసం సందర్భంగా బీసీ భవన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ శివారులోని నరసింహస్వామి కొండ వద్ద బీసీ కార్తీక వనభోజనాలు ఉత్సాహంగా సాగాయి. ముందుగా నరసింహస్వామికి ప్రత్యేక పూజలు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. పెద్ద సంఖ్యలో బీసీలు హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ బీసీ సంఘాల నాయకులైన రంగస్వామి గౌడ్, పురుషోత్తం, పాలెం చెంచయ్య, దూదేకుల మస్తాన్, బుర్రి చిన్నవెంకటేశ్వర్లు, రంగారావు, కేపీ రాజ్ కుమార్, పోలయ్య, న్యాయవాది నాగార్జునయాదవ్, వర్ధన్ యాదవ్, నాగం రామకృష్ణ, బీసీ ఉద్యోగుల సంఘ నాయకులు రామచంద్ర, నరసింహ, చంచయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



వన భోజనాల్లో పాల్గొన్న మహిళలు, బీసీ సంఘాల నాయకులు

### ఆటో బోల్తా

గిద్దలూరు రూరల్: బొలేరో వాహనం ఢీ కొని ఆటో బోల్తా పడి విద్యుత్ స్తంభం విరిగిన సంఘటన పట్టణంలోని మార్కెట్ యార్డు సమీపంలో ఆదివారం జరిగింది. అందిన వివరాల ప్రకారం లగేజీ ఆటోను వెనకాల నుంచి బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఆటో విద్యుత్ స్తంభానికి తగిలి కిందపడిపోయింది. ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.